దసరాకు సై అంటున్న కొత్త చిత్రాలు
8 లో..

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 22 సంచిక : 300 | సోమవారం అక్టోబర్ 07 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5

ఇదండీ..కబురు..



ముందు ప్రక్షాళన చేయాల్సింది,
మూసీ నీళ్లను కాదు, వీళ్ల నోళ్లను!

## దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు

### ఉల్లి, టమాటా ధరల మోత



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 7

సామాన్య జనాలకు కూరగాయల ధరలు షాకిస్తున్నాయి. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో కూరగాయల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఇందులో ముఖ్యంగా టమాటా కొండెక్కి కూర్చుంది. మార్కెట్‌లో టమాటా ధర రూ.100 పలుకుంది. హోల్‌సేల్ మార్కెట్లు, మండీలలో టమాటా రూ.80 నుంచి రూ.90 వరకు ఉంది. ఇక, ఉల్లిగడ్డ ధరలు కూడా భారీగా పెరిగాయి. కిలో ఉల్లి ధర రూ.80కి చేరింది. అలాగే, కిలో బెండకాయలు రూ.70, బీన్స్ రూ.100, దొండ రూ.60, క్యాప్సికం రూ.80, బీరకాయ రూ.70 చొప్పున మార్కెట్లలో విక్రయిస్తున్నారు. మిగతాద్ది 2 లో

## జానీ మాస్టర్‌కు అత్యవసర బెయిల్

### రద్దు చేయాలంటూ పోలీసుల పిటిషన్



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 7 అత్యాచారం కేసులో నిందితుడిగా ఉన్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని పోలీసులు కోర్టును కోరనున్నారు. ఈ మేరకు రంగారెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారు. జానీ మాస్టర్ జాతీయ అవార్డు తీసుకునేందుకు ఈ నెల 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్‌ను ఇటీవల కోర్టు మంజూరు చేసింది. ఆయనకు అవార్డును తాత్కాలికంగా నిలిపివేసిన దృష్ట్యా బెయిల్ రద్దు చేయాలని పోలీసులు పిటిషన్ వేయనున్నారు. మిగతాద్ది 2 లో

# రుణమాఫీపై ప్రధాని మరోమారు విమర్శలు

### వివరాలతో లేక రాసిన సిఎం రేవంత్ రెడ్డి

### రైతుల పట్ల మా చిత్తశుద్ధి ఏమిటో నిరూపించాం

### రైతు సంక్షేమానికి కలసి రావాలని ప్రధానికి వినతి



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 7

తెలంగాణలో కాంగ్రెస్ హామీ ఇచ్చిన రుణమాఫీపై ప్రధాని మోడీ చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ..సిఎం రేవంత్ రెడ్డి వివరణాత్మక లేఖను రాసారు. 9 నెలలుగా తెలంగాణలో అమలు చేసిన పథకాలు, ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి లేఖ రాశారు. గత కొన్ని రోజులుగా తెలంగాణతోపాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను టార్గెట్ చేసుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాట్లాడుతున్నారు. అధికారంలోకి రావడానికి అనేక ఉచిత హామీలు ప్రకటిస్తున్న కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోతుందని విమర్శలు చేస్తున్నారు.

జమ్ముకశ్మీర్, హర్యానా ఎన్నికల ప్రచారంలో విమర్శలు చేస్తూ వచ్చారు. తాజాగా మహారాష్ట్రలో కూడా ఇదే విధమైన విమర్శలు చేశారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ కూడా ఉండటంతో ప్రధానమంత్రి చేస్తున్న విమర్శలపై సీఎం రేవంత్ రెడ్డి ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసిన పనులను వివరిస్తూ లేఖ రాశారు. కాంగ్రెస్ గ్యారెంటీలు అంటే గోల్డెన్ గ్యారెంటీలుగా ప్రజలు విశ్వసిస్తున్నారని ప్రధానికి వివరించారు. ఆ వివరాలను ఎక్స్ సోషల్ మీడియా అకౌంట్‌లో సీఎం రేవంత్ రెడ్డి పోస్టు చేశారు.ల్ల÷తులను కాంగ్రెస్ పార్టీ హామీల పేరుతో నిలువునా మోసం చేసిందన్న ప్రధానమంత్రి విమర్శలను రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. ఇచ్చిన మాట ప్రకారం 22,22,067 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్టు వివరించారు. రైతుల ఖాతాల్లో 17,869.22 కోట్లు రూపాయలు వేసినట్టు గుర్తు చేశారు. 2 లక్షల రూపాయల కంటే ఎక్కువ రుణం ఉన్న వారిని కూడా పరిగణలోకి తీసుకుంటున్నట్టు వెల్లడించారు. వారి త్వరలోనే రుణమాఫీ చేయబోతున్నట్టు తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కో హామీ అమలు చేస్తూ వస్తున్నామని వివరించారు. రుణమాఫీ విషయంలో కూడా కట్టుబడి మొదటి విడత రుణమాఫీని జులై 18న చేసినట్టు పేర్కొన్నారు. మొదటి విడతలో 11,34,412 మంది రైతుల ఖాతాల్లో 6034.97కోట్ల రూపాయలను వేశామని తెలిపారు. రెండో విడత కింద 6190.01 కోట్లు జమ చేశామని వివరించారు. ఆగస్టు 15న మూడో విడత 5644.24 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని గుర్తు చేశారు రేవంత్ రెడ్డి.



## హైదరాబాద్ అంటేనే

### రాక్స్.. లేక్స్.. పార్క్స్

కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 7

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై అపోహలు సృష్టిస్తున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసహనం వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తూ.. ప్రతిపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే తప్ప.. తమకు ఎలాంటి వ్యక్తిగత అజెండా లేదన్నారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో భట్టి మాట్లాడారు. 2014 నుంచి 2023 మధ్య కాలంలో హైదరాబాద్, చుట్టు పక్క ప్రాంతాల్లో ఆక్రమణకు గురైన చెరువుల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులతో కలిసి భట్టి వివరించారు. "ఇది ప్రజా ప్రభుత్వం.. పారదర్శకమైన ప్రభుత్వం. ప్రభుత్వంపై ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని చెరువులు ప్రజల ఆస్తి. హైదరాబాద్ అంటేనే రాక్స్, లేక్స్, పార్క్స్. ఇవి హైదరాబాద్‌ను మరింత ఆకర్షణీయంగా మార్చాయి. నగరంలో గత కొన్నేళ్లుగా చెరువులు మాయం అవుతున్నాయి. మూసీని ఆధునికీకరించాలని గతంలో చాలా ప్రయత్నాలు జరిగాయి. 2 లో

## నేడు కోర్టులో నాగార్జున

### వాంగ్మూలం నమోదు



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 7

మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై సినీ నటుడు నాగార్జున వేసిన క్రిమినల్ పరువునష్టం దావాపై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. నాగార్జున తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ అంశంలో మంగళవారం నాగార్జున వాంగ్మూలాన్ని రికార్డు చేయాలని కోర్టు పేర్కొంది. నాగార్జునతో పాటు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేయాలని ఆయన తరఫు న్యాయవాది కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు మంగళవారానికి వాయిదా వేసింది. మా కుటుంబంపై మంత్రి సురేఖ రాజకీయ దురుద్దేశంతో నిరాధార వ్యాఖ్యలు చేశారు. వాటివల్ల మా కుటుంబంపై ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయి. నిజానిజాలు తెలుసుకోకుండా పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన ఆమెపై చర్యలు తీసుకోవాలని నాగార్జున గత గురువారం నాంపల్లి కోర్టులో క్రిమినల్ పరువునష్టం దావా వేసిన విషయం తెలిసిందే.

## ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ మాకు తాకేది



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 7

రాష్ట్ర ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ తమకు తాకేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమంలో భాగంగా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ భారాస, భాజపాపై విమర్శలు చేశారు. "మేం నిత్యం రైతులతో తిరుగుతున్నాం. ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే మాకు నిరసన సెగ తాకేది. అధికారం కోల్పోయిన బాధ ఒకరిది.. అధికారంలోకి రావాలనే బాధ మరొకరిది. రైతు రుణమాఫీ ప్రధాని మోదీకి కనిపించడం లేదా?" అని తుమ్మల వ్యాఖ్యానించారు.

## రాష్ట్రాన్ని ఏం చేయాలనుకుంటున్నారు?



కబురు న్యూస్, హైదరాబాద్ అక్టోబర్ 7

సామాన్యులపైకి సీఎం రేవంత్‌రెడ్డి బుల్డోజర్లను పంపి భయాన్ని సృష్టిస్తున్నారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌ను కాపాడుకోవడం చేతగాక బుల్డోజర్లను పంపారని దుయ్యబట్టారు. హైడ్రా హైరానాతో హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు. గత రెండు నెలల్లో రిజిస్ట్రేషన్లు పడిపోయి, ఆదాయం తగ్గిందన్నారు. కొత్త ఆదాయం సృష్టించకపోయినా ఫర్వాలేదుగానీ, ఉన్నది ఊడగొడుతున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రాన్ని అసలేం చేద్దామనుకుంటున్నారని ప్రశ్నించారు.

## రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలె



కబురు న్యూస్, నిర్మల్: అక్టోబర్ 7

రాష్ట్రంలో రుణమాఫీని కంప్లీట్ చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధాపు లేఖ రాశారని బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. ఇవాళ నిర్మల్‌లో ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు.. సీఎం ప్రధానికి రాసిన లేఖలో అవాస్తవాలు ప్రస్తావించారని తెలిపారు.'రైతుల రుణమాఫీపై రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలి. 02

# సంపాదకీయం

## ప్రాణులు నేర్పే పాఠాలు



ప్రపంచమంతా పచ్చగా ఉందని, తెల్లనివన్నీ పాలని, నల్లనివన్నీ నీళ్లని అనుకుంటే పొరపాటే! రంగు రంగుల లోకంలోనే రకరకాల రాకాసి జంతు ప్రవ ృత్తులు ఉంటాయి. జంతుతతి నుంచి మనిషి వేరుపడి సహస్రాబ్దాలు గడచిపోయాయి. అయినా, మనుషుల్లోని జంతుప్రవ ృత్తి పూర్తిగా తొలగిపోలేదు. కొన్ని సందరాల్లో జంతువుల కంటే క్రూరంగా, దారుణంగా ప్రవర్తించే మనుషుల ఉదంతాలు వార్తలకెక్కుతుండటం మనకు తెలియనిదేమీ కాదు. ఆకుపచ్చని పచ్చికబయళ్లలో సుతిమెత్తని పచ్చిక మాత్రమే కాదు, విషపూరితమైన పసరిక పాములు కూడా ఉంటాయి. దట్టమైన అడవుల్లో పచ్చని చెట్లూ చేమలు, రంగు రంగుల పువ్వులూ పిట్టలూ పిచుకలూ, జంతువులూ మాత్రమే కాదు, ఏమరుపాటుగా దొరికితే మనుషులను పలారం చేసే క్రూరమ ృగాలు ఉంటాయి. కసిగా కాటు వేసే కాలసర్పాలు ఉంటాయి. కీకారణ్యాల్లో పొంచి ఉండే ప్రమాదాలన్నీ జనారణ్యంలోనూ ఉంటాయి. జనారణ్యంలో అడుగడుగునా తారసపడే చాలా మంది మనుషుల్లో జంతులక్షణాలు కనిపిస్తాయి. మనుషుల్లోని మేకపోతు గాంభీర్యాలు, గోడమీది పిల్లి వాలకాలు, గుంటనక్క తెలివితేటలు అపరిచితమైనవేమీ కాదు. మనుషుల్లోని జంతులక్షణాలను గుర్తించడం వల్లనే విషు శర్మ 'పంచతంత్రం' రాశాడు. జంతు పాత్రల ద్వారా మనుషుల స్వభావాలను తేటతెల్లం చేస్తూ కథలు చెప్పాడు. 'పంచతంత్రం' కథలు చిన్నపిల్లలకు కూడా తేలికగా అర్థమవుతాయి. ఆ తర్వాత చాలాకాలానికి జార్జ్ ఆర్వెల్ 'యానిమల్ ఫామ్' రాశాడు. ఇది కూడా దాదాపు 'పంచతంత్రం'లాంటి ప్రయోగమే! 'పంచతంత్రం' నాటికి, 'యానిమల్ ఫామ్' నాటికి సమాజం చాలా మారింది. 'యానిమల్ ఫామ్'లో దోపిడీ సమాజంలో నలిగిపోతున్న మనుషుల పరిస్థితిని, శ్రమదోపిడీలో నలిగిపోయేవారి స్వేచ్ఛాభిలాషను, వారి స్వేచ్ఛకు తూట్లు పొడిచే శక్తుల కుతంత్రాలను జంతుపాత్రల ద్వారా ఆర్వెల్ చెప్పాడు. జంతువులను పాత్రలుగా చేసుకుని కథలు చెప్పడం 'పంచతంత్రం'తోనే మొదలు కాలేదు.'పంచతంత్రం' దాదాపుగా క్రీస్తుశకం ఐదో శతాబ్ది నాటిది. అంతకు దాదాపు వెయ్యేళ్ల ముందే – క్రీస్తుపూర్వం ఆరో శతాబ్దికి చెందిన గ్రీకు బానిస ఈసప్ ఇలాంటి కథలనే ఎన్నో చెప్పాడు. ప్రాచీన రోమన్ సాహిత్యంలోని 'ఫెడ్రస్ కథలు', గ్రీకు సాహిత్యంలోని బాబ్రియస్ కథలు ఇలాంటివే! ఫ్రెంచ్ సాహిత్యంలోని 'లా ఫోంటేన్ ఫేబుల్స్' కూడా ఇలాంటివే!'లా ఫోంటేన్ ఫేబుల్స్' రచయిత జీన్ డి లా ఫోంటేన్ ప్రాచ్య, పాశ్చాత్య దేశాల్లో ప్రచారంలో ఉన్న జంతువుల పాత్రలు ప్రధానంగా ఉన్న కథలను సేకరించి, పదిహేడో శతాబ్దిలో ఈ కథల పుస్తకాలను పన్నెండు భాగాలుగా వెలువరించాడు. జంతువులను ప్రధాన పాత్రలుగా చేసుకున్న ఈసప్ కథలు, పంచతంత్ర కథలు అనేక ప్రపంచ భాషల్లోకి అనువాదం పొందాయి. ఇవి ఈనాటికీ తాజాగానే ఉన్నాయి. ఇప్పటి సమాజంలో సంచ రిస్తున్న మనుషుల స్వభావాలు పంచతంత్ర కథల్లోనూ, ఈసప్ కథల్లోనూ కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. మనుషుల స్వభావాలను జంతువులకు ఆపాదించి చెప్పడం సమస్త భాషల సాహిత్యంలోనూ ఒక పురాతన కళాత్మక పద్ధతి. ఓపిక ఉన్న రచయితలు కథలు చెప్పారు. అనుభవం ఉన్నవాళ్లు సామెతలను స ృష్టించారు. మన పురాణాల్లోనూ జంతువులు, పక్షులు పాత్రలుగా ఉన్న పిట్ట కథలు కనిపిస్తాయి. బైబిల్‌లోనూ జంతువుల గురించిన సామెతలు ఉన్నాయి. 'సోమరీ! చీమల యొద్దకు వెళ్లుము. వాటి నడతలు కనిపెట్టి జ్ఞానము తెచ్చుకొనుము. వాటికి న్యాయాధిపతి లేకున్నను, పై విచారణకర్త లేకున్నను, అధిపతి లేకున్నను అవి వేసవి కాలమందు ఆహారము సిద్ధపరచుకొనును. కోత కాలమందు ధాన్యము కూర్చుకొనును' – ఇది బైబిల్ సామెతల గ్రంథంలోనిది. చీమను చూసి కష్టపడటం నేర్చుకోవాలని సోమరులకు చేసే హెచ్చరిక ఇది.ప్రాచీన సాహిత్యంలో జంతుపాత్రలు ఉన్న కథలు, జంతువులపై ప్రాచుర్యంలో ఉన్న సామెతలు మానవ స్వభావాన్ని అర్థం చేసుకోవడానికి ఉపకరిస్తాయి. యుక్తాయుక్త విచక్షణ జ్ఞానాన్ని పెంపొందిస్తాయి. ప్రవర్తన లోపాలను ఎత్తిచూపి, సుతిమెత్తని హెచ్చరికలు చేస్తాయి. వీటిని పూర్తిగా ఆకళింపు చేసుకుంటే చాలు, మనుషులు మనుషుల్లా తయారవడం కష్టమేమీ కాదు. వీటిని పిట్ట కథల్లా కొట్టిపారేసే అతితెలివిపరులు జంతువుల కంటే హీనంగా మిగులుతారు. కానికాలం దాపుంచినప్పుడు దిక్కుతోచని గడ్డు పరిస్థితుల్లో చిక్కుకుని, నానా అవస్థలు పడతారు.మహాభారతంలోని 'కాకి హంస'ల కథ ఒక చిన్న ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఒక రాజ్యంలో ధనికుడైన వర్తకుడు ఉండేవాడు. ప్రతిరోజూ ఒక కాకి అతడి పెరటి గోడ మీద వాలేది. వర్తకుడి పిల్లలు దానికి తమ ఎంగిళ్లు పెట్టేవారు. ఎంగిళ్లు తిన్న కాకి వారికి బాగా మాలిమి అయింది. ఎంగిళ్లు తిని తెగబలిసిన కాకి ఒకనాడు ఏకంగా హంసలతో పందేనికి తెగబడి, భంగపడింది.ఈ కథను కురుక్షేత్రంలో శల్యుడు కరు?డికి చెప్పాడు. కరుడికి కథలోని నీతి తలకెక్కలేదు. ఫలితం ఏమైందో మనకు తెలిసిందే! కొందరు ఇప్పటికీ ఎంగిళ్లు తిని బలిసిన కాకుల్లాగే ఎగిరెగిరి పడుతుంటారు. ఇలాంటి స్వభావం ఉన్నవాళ్లు రాజకీయ రంగంలోను, సాహితీ సాంస్క ృతిక రంగాల్లోను, వివిధ రకాల వ ృత్తి ఉద్యోగాల్లోనూ ఉంటారు. ఎవరో పెట్టే ఎంగిలి మెతుకులు తిని బలిసి, విర్రవీగినంత కాలం కాకికి తన బలహీనత ఏమిటో ఎరుక పడనట్లే, ఇలాంటి స్వభావం ఉన్నవారికి ఎప్పటికీ ఈ కథల్లోని మర్మం అవగతం కాదు. మానవ సమాజంలో బతుకుతున్నా, వారు ఎప్పటికీ సంపూర? మానవులు కాలేరు.

# రుణమాఫీపై ప్రధాని మరోమారు విమర్శలు

మొదటిపేజీ తరువాయి
అంకిత భావంతో వాళ్లకు ఇచ్చిన ప్రతి మాట అమలు చేస్తున్నామని తెలిపారు. వారిపై అప్పుల ఒత్తిడి లేకుండా చేయడమే ధ్యేయంగా పాలసీలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మీ సహాయ సహకారాలు కావాలని ప్రధానమంత్రికి రాసిన లేఖలో రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇద్దరం కలిసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొదించే ప్రయత్నాలు చేద్దామని పిలుపునిచ్చారు. తాము రైతులకు ఏం చేశామో అన్నీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. అవే తమ చిత్తశుద్ధిని తెలియజేస్తాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.2 లక్షల వరకు పంట రుణాల మాఫీ పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. మహారాష్ట్రలో శనివారం జరిగిన ఒక బహిరంగ సభలో మీరు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిందని, దాని అమలు కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారని అన్నారు. మీ ప్రకటన నాకు చాలా బాధ కలిగించింది. అది వాస్తవ విరుద్ధంగా ఉంది. మీకు పూర్తి నిజాలను గణాంకాలు సహా వివరిస్తున్నానను అని వెల్లడించారు. రైతులపై ఆర్థిక భారం తగ్గించి, అప్పుల ఒత్తిడి లేకుండా వారు రాష్ట్ర వ్యవసాయ ఉత్పాదకత పెంపుదలలో కీలక భూమిక పోషించేందుకు దోహదపడుతుందని నమ్ముతున్నాను. రూ.రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులు అదనపు మొత్తాన్ని చెల్లిస్తే రూ.2 లక్షలను ప్రభుత్వం జమ చేస్తుంది. కష్టజీవులైన రైతులకు ఇచ్చిన రుణమాఫీ హామీని నిర్ణీత కాలపరిమితితో పూర్తి చేసేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.26 వేల కోట్లను కేటాయించింది. అర్హత గల ప్రతి రైతుకు రుణమాఫీ చేసేందుకు రూ.31 వేల కోట్లు వెచ్చించేందుకు సిద్ధమయింది. రైతుల సంక్షేమానికే మా ప్రాధాన్యం. వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించే దిశగా ఇద్దరం కలిసి అడుగులు వేద్దాం. రుణమాఫీకి సంబంధించిన అధికారిక సమాచారం మా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో ఉంది. మా పారదర్శకతను తెలియజేసేందుకు ఈ వివరాలు మీకు పంపుతున్నాను. రైతుల అభ్యున్నతికి మేం చేస్తున్న ప్రయత్నాలు మా చిత్తశుద్ధిని చాటుతున్నాయని బలంగా నమ్ముతున్నాను. వ్యవసాయ రంగానికి ప్రాధాన్యమివ్వడంలో మా కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. తెలంగాణలో రైతుల సంక్షేమాన్ని పెంపొందించేందుకు మీ సహకారం, మార్గదర్శకత్వం కావాలని ప్రధాని మోదీకి రాసిన లేఖలో రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# హైదరాబాద్ అంటేనే రాక్స్.. లేక్స్.. పార్క్స్

మొదటిపేజీ తరువాయి
శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా చెరువుల ఆక్రమణలను గుర్తిస్తున్నాం. రాష్ట్ర విభజన జరిగే నాటికి ఎన్ని చెరువులు ఉన్నాయి.. ఇప్పుడెన్ని ఉన్నాయి అనే వివరాలు సేకరిస్తున్నాం. హైడ్రాను తీసుకొచ్చింది సీఎం కోసమో, మంత్రుల కోసమో కాదు కదా. చెరువులు అన్యాక్రాంతం కాకుండా కొత్త నిబంధనలు తెచ్చుకున్నాం. చెరువులను భవిష్యత్ తరాలకు అందించాలి." అని భట్టి వివరించారు.

**కూలగొట్టిన ఇళ్ల కంటే మెరుగైనవి ఇస్తున్నాం..**

"ఇప్పటికైనా చెరువుల ఆక్రమణ ఆపాలి. మూసీలో మంచినీళ్లు లేకుండా డ్రైనేజీగా మార్చేశాం. గతంలో ఇతర దేశాల్లోనూ నదులు డ్రైనేజీల్లా ఉండేవి.. వాళ్లు మార్చుకున్నారు. ఇతర దేశాలు నదులను ఆస్తులుగా మార్చుకున్నాయి. మూసీ సుందరీకరణకు రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని ప్రతిపక్షాలు అంటున్నాయి. టెండర్లే పిలవకుండా రూ.లక్షన్నర కోట్లు అవుతుందని ఎలా చెబుతారు? మూసీ సుందరీకరణ అంశంపై ప్రతిపక్షాలు తమ ఆలోచనలు మాకు తెలియజేయాలి. మూసీ పరివాహక ప్రాంత ప్రజలకు ఎవరికీ ఇబ్బంది కలిగించం. ఇళ్లను తొలగించిన బాధితులకు వేరేచోట ఇళ్లు ఇస్తున్నాం. కూలగొట్టిన ఇళ్ల కంటే మెరుగైన ఇళ్లను ఇస్తున్నాం. ప్రజలకు మేలు జరగకూడదనేదే ప్రతిపక్షాల అజెండా. హైదరాబాద్‌ను గ్లోబల్ సిటీగా మార్చేందుకు ప్రతిపక్షాలు సలహాలు ఇవ్వాలి. పరిపాలనలో చిన్న చిన్న పొరపాట్లు జరిగితే సరిదిద్దుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం" అని భట్టి అన్నారు.

## దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు
## ఉల్లి, టమాటా ధరల మోత

మొదటిపేజీ తరువాయి
అయితే, ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతినడంతోనే ధరలు పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. సామాన్య ప్రజలు మాత్రం..కూరగాయల ధరలు పెరగడంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే వర్షాల ప్రభావంతో టమాట ధరలు భారీగా పెరుగుతున్నాయి. నెలన్నర క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.30 పలికిన ధర ఇప్పుడు రూ.100కు చేరువవుతోంది. ప్రస్తుతం రైతుబజార్లు, హోల్‌సేల్‌లో కిలో టమాట ధర రూ.60–80 ఉండగా.. రిటైల్ మార్కెట్‌లో రూ.100కు చేరువైంది. డిమాండ్‌కు సరిపడా టమాట రాకపోవడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు టమాట పంట దెబ్బతిందని.. దీంతో ధరలు అమాంతం పెరిగాయని పేర్కొంటున్నారు. సాధారణంగా ఈ సమయంలో టమాట ధరలు తగ్గి.. వేసవిలో పెరుగుతాయి. వర్ష ప్రభావంతో ప్రస్తుతం ధరలు పెరిగాయని, కొత్త పంట చేతికొచ్చే వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఉల్లి ధర సైతం భారీగా పెరిగింది. రైతుబజార్లలో కిలో రూ.50 చొప్పున విక్రయిస్తుండగా.. రిటైల్, ఇతర మార్కెట్లలో రూ.60–70కి తగ్గడంలేదు. రిటైల్‌మార్కెట్లలో కిలో బెండకాయలు రూ.70, బీన్స్ రూ.100, దొండ రూ.60, క్యాప్సికం రూ.80, బీరకాయ రూ.70 చొప్పున విక్రయిస్తున్నారు.

## రుణమాఫీపై శ్వేతపత్రం విడుదల చేయాలె

మొదటిపేజీ తరువాయి
మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి కోసమే ప్రధానికి సీఎం రేవంత్‌రెడ్డి లేఖ రాశారు. రుణమాఫీపై నేను చర్చకు సిద్ధం. పంట రుణాలు మాఫీ కాక రైతులు అగ్రహంగా ఉన్నారనే, వరంగల్ క ృతజ్ఞత సభ రద్దు చేసుకున్నారు. రుణమాఫీపై స్పెషల్‌డ్రైవ్ చేపట్టి 50 రోజులైన ఇప్పటికీ అధికారులు వివరాలు సేకరించడం లేదు. దీనిపై మంత్రులు తలో మాట మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీ చేసి, ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. ' అని ఏలేటి మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## రుణమాఫీ మోడీకి కనిపించడం లేదా: తుమ్మల

**హైదరాబాద్,అక్టోబర్7**
రాష్ట్ర ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే నిరసన సెగ తమకు తాకేదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గాంధీభవన్‌లో నిర్వహించిన 'మంత్రులతో ముఖాముఖి' కార్యక్రమంలో భాగంగా ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ భారాస, భాజపాపై విమర్శలు చేశారు. మేం నిత్యం రైతులతో తిరుగుతున్నాం. ప్రభుత్వంపై అసంతృప్తి ఉంటే మాకు నిరసన సెగ తాకేది. అధికారం కోల్పోయిన బాధ ఒకరిది.. అధికారంలోకి రావాలనే బాధ మరొకరిది. రైతు రుణమాఫీ ప్రధాని మోదీకి కనిపించడం లేదా?' అని తుమ్మల వ్యాఖ్యానించారు.

## నేటి గరుడ సేవకు విస్తృతంగా ఏర్పాట్లు
## కొండపైకి 400 ప్రత్యేక బస్సులు: ఇవో

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామివారి గరుడ సేవకు విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో శ్యామలరావు తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8న మంగళవారం మలయప్పస్వామి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిస్తారు. తిరుమల కొండపైకి ఎక్కువ వాహనాలు రావడానికి వీల్లేదని స్పష్టం చేశారు. గరుడ సేవకు ఏపీఎస్ఆర్టీసీ 400కిపైగా బస్సులు ఏర్పాటు చేసిందని.. 3 వేల ట్రిప్పులు నడిపేందుకు వీలుగా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. గరుడ సేవకు సంబంధించి తిరుమలలో ఏర్పాట్లపై మడియాతో ఈవో మాట్లాడారు. గరుడ సేవకు వచ్చే భక్తుల భద్రతకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. 1200 మంది తితిదే విజిలెన్స్ సిబ్బంది విధుల్లో ఉంటారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలకు పోలీసు విభాగం నుంచి 3,800 మంది విధుల్లో ఉన్నారు. వారిలో 1,500 మంది గరుడ సేవ కోసం పని చేస్తున్నారని వివరించారు. తిరుమలలోని ముఖ్యమైన కూడళ్లలో డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేస్తాం. తిరుమాడ వీధుల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా భక్తులంతా సంతృప్తిగా గరుడసేవ వీక్షించేలా ఏర్పాట్లు చేశాం. వేల మంది దర్శించుకునేలా క్యూలైన్లు ఏర్పాటు చేశాం. గరుడ సేవకు దాదాపు 3.50 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా. ముఖ్యమైన కూడళ్లలో అన్నప్రసాదం అందుబాటులో ఉంటుంది. భక్తులను గందరగోళానికి గురిచేసే విధంగా సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో హెచ్చరించారు.

## సింగరేణి తెలంగాణకే తలమానికం
## బోనస్ చెక్కులు పంపిణీలో భట్టి విక్రమార్క

**హైదరాబాద్,అక్టోబర్7**
సింగరేణి తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన సంస్థ. సింగరేణిపై ఆధారపడి ఎన్నో వేల కుటుంబాలు జీవిస్తున్నాయి. సింగరేణి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కపేర్కొన్నారు. సోమవారం ప్రజాభవన్‌లో సింగరేణి కార్మికులకుదసరా బోనస్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ.. 2023–24 ఏడాదిలో సింగరేణి లాభం రూ.4,701 కోట్లు నమోదయ్యింది. సింగరేణి కార్మికులకు సంతోషంగా బోనస్ ప్రకటిస్తున్నాన్నారు. సింగరేణి కార్మికులకు రూ.796 కోట్లు బోనస్‌గా ప్రకటించాం. ఒక్కో కార్మికుడికి సగటున రూ.1.90 లక్షలు బోనస్ వస్తుంది. సింగరేణిలో శాశ్వత ఉద్యోగులు 41,837. సింగరేణిలో ఒప్పంద ఉద్యోగులకు కూడా బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున సింగరేణి కార్మికులకు అవసరమైన అన్ని సదుపాయాలను ఏర్పాటుచేస్తామని ఆయన తెలిపారు.సింగరేణి కార్మికులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ప్రజాభవన్‌లో జరిగింది. కార్మికులకు రూ. 796 కోట్ల బోనస్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి, శ్రీధర్‌బాబు హాజరయ్యారు. 2023–24 సంవత్సరానికి సింగరేణికి రూ.2,412 కోట్ల లాభం వచ్చింది. లాభాల్లో 33 శాతాన్ని కార్మికులకు బోనస్‌గా ప్రభుత్వం ప్రకటించింది. ఒక్కో కార్మికుడికి సగటున రూ.1.9 లక్షలు రానుంది.ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలు సింగరేణి లాభాల్లో కార్మికులకు కోతపెట్టాయని అన్నారు. దాదాపు లక్ష మంది పనిచేసే సింగరేణి సంస్థను బతికించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు. కార్మికులు సింగరేణి సంస్థకు ఆదాయం తీసుకువస్తున్నారని అన్నారు.'చెన్నూరు, రామగుండంలో నైపుణ్య కేంద్రాలు ఏర్పాటు చేశాం. 1800కుపైగా ఉద్యోగ నియామకాలు చేపడుతున్నాం. గతంలో నియామక ప్రక్రియలో చాలా మంది ఇబ్బందులు పడ్డారు. పారదర్శకంగా ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తాం' అని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

## మందుల దుకాణాన్ని ప్రారంభించిన కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 07



బాన్సువాడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన గణేష్ మెడికల్ దుకాణాన్ని సోమవారం రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన మందులను విక్రయించి వ్యాపార రంగంలో రాణించాలని నిర్వాహకునికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం శంభూ రెడ్డి లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సీనియర్ నాయకులు పోచారం శంభు రెడ్డి, అంజిరెడ్డి, కృష్ణారెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు కాలేక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, నాయకులు గుడాల నగేష్, హకీమ్, కుమ్మరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## లలితదేవిగా భక్తులకు దర్శనమిచ్చిన సరస్వతి అమ్మవారు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన పరిగె శంభు రెడ్డి దంపతులు



కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 7

బాన్సువాడ పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు సోమవారం లలితదేవిగా (కూష్మండ) భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త పరిగి శంభూ రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు సంతోష్ శర్మ,విజయ్ శర్మ తీర్థప్రసాదాలు అందజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక అలంకరణతో పాటు, చండీ హెూమం, సామూహిక కుంకుమార్చన, సాయంత్రం లలిత సహస్రనామ కార్యక్రమాలు నిత్యం నిర్వహించడంతో పాటు రాత్రి భజన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు సంతోష్ శర్మ తెలిపారు. భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల రక్తదానం...



కబురు న్యూస్,బోధన్ అక్టోబర్07..

బోధన్ పట్టణంలో బీజేపీ నాయకులు రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం బిజెపి బోధన్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోయ సాంబశివరావ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలోని రక్త నిల్వ కేంద్రంలో బీజేపీ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అసెంబ్లీ కన్వీనర్ కూరేళ్ల శ్రీధర్, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్, మాజీ వైస్ ఎంపీపీ యోగేష్, సనిత్ రెడ్డి, ఎస్సీ మోర్చా బండారి రవి, అనిల్, సాయి కృష్ణ, ప్రవీణ్, సుభాష్, చక్రి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కల్దుర్కి గ్రామంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు...





కబురు న్యూస్,బోధన్ అక్టోబర్07..

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుగొమ్మగా నిలిచి, విశ్వవ్యాప్త ఖ్యాతిని ఆర్జించింది బతుకమ్మ పండుగ. తెలంగాణ ఆడపడుచులు అందరూ ఎంతో సంబరంగా జరుపుకునే ఈ వేడుక ప్రకృతిని ఆరాధిస్తూ, అనుబంధాలను గుర్తుచేస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని చాటి చెబుతుంది. బతుకమ్మ పండుగను అద్భుతమైన పూల ఉత్సవంగా, ప్రకృతిని పూజించే పండుగగా మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటారు. ఈ సందర్భంగా సోమవారం సాయంత్రం బోధన్ మండలంలోని కల్దుర్కి గ్రామంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు రంగు రంగు పూలను తీసుకువచ్చి ప్రత్యేకంగా బతుకమ్మలను తయారు చేశారు. మహిళలు, చిన్నారులు నృత్యాలు చేస్తూ బతుకమ్మ పాటలు పాడారు. ఈ సందర్భంగా మహిళలు సాంప్రదాయ దుస్తుల్లో అలరించారు. బతుకమ్మ పండుగను ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామపెద్దలు తెలిపారు. వాడ వాడల నుండి డప్పు వాయిద్యాల నడుమ మహిళలు బతుకమ్మలను



నెత్తిన ఎత్తుకుని గ్రామ బస్టాండ్ వద్దకు చేరుకుని బతుకమ్మ పాటలు పాడుతూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం గ్రామ శివారులోని బొడ్డెమ్మ చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

# జర్నలిస్టుల పోరాటం ద్వారానే సమస్యల పరిష్కారం







- ఏ పార్టీకి ప్రభుత్వానికి ఐజేయు అనుబంధం కాదు..
- టి యు డబ్ల్యూ జె రాష్ట్ర అధ్యక్షుడు వరాహత్ఆలీ..

కబురు న్యూస్,అచ్చంపేట,నాగర్ కర్నూల్: అక్టోబర్ 06 :

జర్నలిస్టుల సంక్షేమం కోసం గడిచిన ఆరు దశాబ్దాలకు పైగా కేవలం జర్నలిస్టుల సంక్షేమం కోసమే నిరంతరాయంగా పోరాటం చేసిన ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయు) సంఘం ఒకటేనని టి యు డబ్ల్యూ జె (ఐ జె యు) రాష్ట్ర అధ్యక్షుడు వరాహత్ అలీ పేర్కొన్నారు.ఆదివారంనాడు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళన సమావేశం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పాత్రికేయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ,తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నల్లమల పాత్రికేయుల..సాక్షిగా 33 జిల్లాల్లో నేడు టి యు డబ్ల్యూజే (ఐ జేయు) సంఘంలో చేరేందుకు ఉత్సాహంగా ఉన్నారన్నారు.ఈ సంఘానికి 29 రాష్ట్రాల్లో యూనియన్ల అనుబంధం ఉండడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ సంఘం ఏ పార్టీకీ అనుకూలం కాదని, జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం మాత్రమే పోరాటం చేస్తుందన్నారు.ప్రభుత్వాలు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలపై ఉమ్మడి రాష్ట్రం నుండి నేటి వరకు జర్నలిస్టు సంక్షేమం కై పోరాట చరిత్రగలదన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల ప్రాణాలు తీసుకున్నప్పుడు,అలాగే ఆనాడు మావోయిస్టులు సైతం పాత్రికేయులను పొట్టన పెట్టుకున్న సందర్భంగా కూడా ఈ సంఘం పై రెండు సందర్భాలలో పోరాటం చేసి భవిష్యత్తులో అలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పాత్రికేయుల పక్షాన నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు.పాత్రికేయుల ప్రధాన డిమాండ్లు మూడే.రాష్ట్రంలో ఉన్న పాత్రికేయుల డిమాండ్లు గొంతెమ్మ కోరికలు ఏమి కాదని ప్రధానంగా పాత్రికేయుల ఆరోగ్యం కోసం హెల్త్ కార్డు ద్వారా పది లక్షల వైద్య సదుపాయాలు అందించడం,పాత్రికేయుల దీర్ఘకాలిక సమస్య అయిన ఇండ్ల స్థలాల కేటాయింపు,పాత్రికేయుల పిల్లల విద్య అభ్యున్నతి కోసం ప్రభుత్వంతో ప్రత్యేకంగా జీవో విడుదల చేయించడమే లక్ష్యంగా సంఘం ముందుకు వెళుతుందన్నారు.దురదృష్టం కొద్దీ గత ప్రభుత్వంలో కేవలం 2 సం.రాలు మాత్రమే హెల్త్ కార్డు పనిచేసింది. వందల కోట్ల రూపాయలు కేసీఆర్ ప్రభుత్వం కార్పొరేట్ హాస్పిటల్స్ కు బకాయి పడ్డందున పాత్రికేయులకు కార్పొరేట్ హాస్పిటల్ ట్రీట్మెంట్ లభించడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గారు గత రెండు నెలల నుండి ప్రత్యేక కసరత్తు చేస్తున్నారని ఆ పరిణామం తుది దశకు చేరుకుందన్నారు.కరోనా సమయంలో రిపోర్టర్లకు నిమ్స్,గాంధీలలో ట్రీట్మెంట్ ఇప్పించి కాపాడుకున్నామనీ గుర్తు చేశారు.గత కరోనా నాటినుండి నేటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 270 మంది జర్నలిస్టులు చనిపోతే బషీర్బాగులో ఉపవాస దీక్షలతో పోరాటాలకు దిగామని అయినా గత ప్రభుత్వం కరుణించలేదని అప్పట్లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం వచ్చి మనకు సంఘీభావం తెలిపిన వ్యక్తిగా నేడు సీఎం కావడం శుభ పరిణామని ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆధ్వర్యంలో మన డిమాండ్ల సాధన సుసాధ్యం అవుతుందని, లేనిపక్షంలో యూనియన్ ఆధ్వర్యంలో పాత్రికేయుల పక్షాన పోరాటం చేసేందుకు వెనుకాడే ప్రసక్తి లేదన్నారు.రానున్న దీపావళి నాటికి టీయూడబ్ల్యూజే రాష్ట్రస్థాయి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించేందుకు కసరత్తు జరుగుతుందన్నారు.చనిపోయిన లింగాల పాత్రికేయుడు రఘుపతి రాథోడ్ కుటుంబానికి నెలలోపు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం ఇప్పించడంతో పాటు అతని భార్యకు నెల నెలా పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుగౌడ్,రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి,హెచ్ యు జె అధ్యక్షుడు శిగ శంకర్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు, శ్యాంసుందర్, వెంకట్ రెడ్డి, సాయిబాబా, శ్రీధర్, శ్రీనివాసరావు, లక్ష్మీపతి, రాజు, బాలరాజు, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత మండపం వద్ద మహా అన్నదానం...

కబురు న్యూస్, ప్రతినిధి, వీణవంక, అక్టోబర్ 6.

వీణవంక మండలం కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న ,దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, సోమవారం రోజున అమ్మవారు అన్నపూర? దేవిగా దర్శనమీయగా, ఉత్సవ కమిటీ సభ్యులు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి, అనుగ్రహాన్ని పొందారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ... దుర్గామాత ఉత్సవాలను ప్రతి ఏటా మాదిరిగా, ఈసారి





జరుపుతున్నామని గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సకాలంలో వర్షాలు పడి, రైతులందరూ ధన, ధాన్య, సంపద సమ ృద్ధిగా కలిగి ఉండాలని, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని, అమ్మవార్ల కరుణాకటాక్షంతో గ్రామ ప్రజలు చల్లగా వర్ధిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ భానుచందర్, వేణు గోపి, రమేష్, శివ, సిద్ధు, నాగేష్ గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో యువకుడు మృతి...

**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్07..**
బోధన్ పట్టణంలోని బీటీనగర్ కాలనీకి చెందిన షేక్ లాయక్(24) అలియాస్ లల్లూ అనే యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన ఆదివారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పట్టణ సీఐ వెంకట నారాయణ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని బీటీనగర్ కాలనీకి చెందిన షేక్ లాయక్ బైక్ మెకానిక్ గా పని చేస్తున్నాడని, ఆదివారం అర్ధరాత్రి సమయంలో తన మిత్రులు అర్బాజ్, షేక్ మారూఫ్, జునేద్ లతో కలిసి ఆటోలో పట్టణ శివారులో వున్న రాయ్ కూర్ రోడ్డుకు ఆటోలో వెళ్ళారని, నలుగురిలో షేక్ లాయక్ కు తీవ్ర గాయాలై ఉండడంతో మిత్రులు తీసుకు వచ్చి రవిగార్డెన్ వద్ద గల ఓ దుకాణం వద్ద ఆటోను నిలిపి మరో మిత్రుడికి ఫోన్ చేసి షేక్ లాయక్ ఇక్కడ పడి ఉన్నాడని సమాచారం అందించి అక్కడి నుండి పరార్ అయ్యారు. సమాచారం అందుకున్న మిత్రుడు ఫంక్షన్ హాల్ సమీపంలో నిలిపి ఉన్న ఆటో వద్దకు వచ్చి చూడగా ఆటోలో ఇనుప రాడ్లు ఉన్నాయని. మరో వైపు గాయాలతో ఒంటిపై తీవ్ర రక్తపు మరకలతో ఉన్న మిత్రుడిని చూసి అక్కడి నుండి చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించడంతో పరీక్షించిన వైద్యుడు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించడంతో ఆస్పత్రికి చేరుకున్న పోలీసులు ఆస్పత్రికి తీసుకు వచ్చిన మిత్రుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారని వెల్లడించారు. పరారిలో ఉన్న వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని తండ్రి అబ్దుల్లా ఫిర్యాదు మేరకు కేసునమోదు చేశామని తెలిపారు.



మృతుడు తన మిత్రులతో కలిసి టాటాఏస్ ఆటోలో రాయ్ కూర్ రోడ్డులో నిర్మిస్తున్న బ్రిడ్జ్ వద్ద ఇనుప రాడ్ల చోరీకి కోసం వెళ్ళి అక్కడ గొడవపడి హత్య చేశారా. ఇనుప రాడ్లు చోరీ చేసి ఆటోలో వస్తుండగా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుండా అనే కోణంలో దర్యాప్తు చేపడుతున్నట్లు సీఐ వెల్లడించారు.

# సహస్ర దేవి కమిటీ ఆధ్వర్యంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు...






**కబురు న్యూస్,బోధన్ అక్టోబర్07..**
బోధన్ పట్టణంలోని ఆజంగంజ్ ప్రాంతంలో సహస్ర దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పత్తిష్టించిన అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేపట్టి, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని కుంకుమార్చన చేసి నైవేద్యం, అన్న ప్రసాదాలు సమర్పించారు. ఈ సందర్భంగా సహస్ర దేవి ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పప్పేష్, మహేష్ గౌడ్ లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దేవి మాత ఆశీస్సులతో కరుణాకటాక్షాలతో సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు శంకర్, సభ్యులు రమేష్, సంజు, రాధాకృష్ణ, కిరణ్ కుమార్, నాని రాజేశ్వర్, విగ్నేష్, రాజు తదితరులు ఉన్నారు.

# దేవీ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం, కార్పొరేషన్ చైర్మన్ కాసుల





## - రామాలయంలో ఘనంగా దేవి నవరాత్రి ఉత్సవాలు

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 7**
బాన్సువాడ పట్టణంలోని శ్రీరామ కాలనీలోని రామాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం అర్చకులు మధుసూదన్ శర్మ అర్చకత్వంలో ప్రత్యేక పూజలతో పాటు, శివపార్వతుల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అమ్మ వారి దయ ఉంటే అన్ని బాగుంటాయి. నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనడం తమ పూర్వ జన్మ సుకృతమని, అమ్మవారి దయతో ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో బాగుండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు



రమకాంతారావు,ఉపాధ్యక్షుడు లక్ష్మినారాయణమూర్తి, నాయకులు అంజిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ఫాల్గున్,మోహన్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,కిరణ్, ప్రమోద్ రెడ్డి, చరణ్ రెడ్డి, దాసరి శ్రీనివాస్, గొంట్యాల బాలకృష్ణ,శ్రీకాంత్, రెంజార్ల సాయిలు,కనుకట్ల రాజు,భక్తులు, మహిళలు, దీక్షా సేవ సమితి స్వాములు, తదితరులు పాల్గొన్నారు

# కోనాపూర్ లో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు





**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 7**
బాన్సువాడ మండలంలోని కోనాపూర్ గ్రామంలో యువ భారత్ యూత్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. సోమవారం అమ్మవారు మహా చండీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఓడి బియ్యం పోసి మొక్కులు తీర్చుకున్నారు. .ఈ కార్యక్రమంలో పూజారి వీరభద్రప్ప ,యువ భారత్ యూత్ సభ్యులు లక్ష్మణ్, శంకర్,సాయిరాం, బాల్ రెడ్డి,, దత్తు,హన్మాండ్లు, బాలరాజ్ గౌడ్, రాజన్న మహిళలు స్వరూప, సంధ్య, పల్లవి, రాధ తదితరులు పాల్గొన్నారు.

# లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు..

## వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

**కబురు న్యూస్ బాన్సువాడ అక్టోబర్ 7**
బాన్సువాడ పట్టణంలోని పెద్ద హనుమాన్ ఆలయంలో ఆర్యవైశ్య మహిళ సంఘం ఆధ్వర్యంలో దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మహిళా భక్తులు క్వింటాలు పసుపు కొమ్ములతో అమ్మవారికి అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైశ్య సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలను ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, నవరాత్రి ఉత్సవాలకు విగ్రహాదాతగా 30 సంవత్సరాలుగా దుర్గామాత



విగ్రహాన్ని అందిస్తు నాగులగామ వెంకన్న గుప్తా ప్రతి సంవత్సరం తన దాతృత్వాన్ని చాటుతున్నారన్నారు. ప్రతిరోజు సామూహిక కుంకుమార్చన, లలితా సహస్ర నామాలతో పాటు దేవి పారాయణం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానంతో పాటు సాయంత్రం అల్పాహార కార్యక్రమాన్ని దాతల సహకారంతో



నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు అర్థం ప్రభావతి, వుడుగుల విజయ, నార్ల సుజాత, సంగీత, గంగ,కవిత, ధనలక్ష్మి, పవిత్ర, నార్ల భాగ్య, సుజాత ,సంధ్య, , నాగులగామ భారతి భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లపోచమ్మ ఆలయంలో సహస్ర దీపాలంకరణ

**కబురు న్యూస్,బోధన్ టౌన్,అక్టోబర్ 07 :**
బోధన్ పట్టణంలోని సరస్వతి నగరులో గల నల్లపొచ్చమ్మ ఆలయంలో శ్రీ సరస్వతి నగర్ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం రోజున సహస్ర దీపాలంకరణ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు, కాలనీవాసులు పాల్గొన్నారు.



# ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

**కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 07 :**
జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన



జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి,సీ.సీ టీ.వీలో బ్యాలెట్ యూనిట్లు,కంట్రోల్ యూనిట్లు,వివి.ప్యాట్లు,ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్,సాత్విక్,అగ్నిమాపక శాఖ అధికారి నర్సింగ్ రావు తదితరులు ఉన్నారు.

## ప్రజావాణికి 84 ఫిర్యాదులు



**కబురు న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 07 :**



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 84 ఫిర్యాదులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు,అదనపు కలెక్టర్ అంకిత్,నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్,ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా,అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన




**కబురు న్యూస్, నిజామాబాధ్ అక్టోబర్ 07 :**

సిపిఐ,సిపిఎం,సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్,ఎం సిపిఐయు ల ఆధ్వర్యంలో ఇజ్రాయిల్ దిష్టిబొమ్మల దగ్ధం చేసి నిరసనను తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ,గత సంవత్సరం అక్టోబర్ 7న ఇజ్రాయిల్ పాలస్తీనా దేశంలోని గాజాపై దాడి చేసి గత సంవత్సర కాలంగా యుద్ధం కొనసాగిస్తున్నారని దీనివల్ల 45 వేల మంది పాలస్తీనా దేశస్తులు మరణించడం జరిగిందని,ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల వల్ల పాఠశాల,ఆసుపత్రుల మీద దాడులు చేయడంతో ఆ భవనాల కింద ఎన్ని వేల ప్రాణాలు ఉన్నాయో లెక్కలేని పరిస్థితి ఉందని అన్నారు.ఐక్యరాజ్యసమితి,న్యాయస్థానం యుద్ధం ఆపమని చెప్పినప్పటికీ అమెరికా ప్రోత్సహంతో ఇజ్రాయిల్ పాలసీనపై దాడులు కొనసాగించడం సబబు కాదని ఇప్పటికైనా యుద్ధాన్ని ఆపి ప్రపంచ శాంతి నెలకొల్పాలని ఇజ్రాయిల్ ను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు,సిపిఐ ఎం.ఎల్ జిల్లా నాయకులు శివ,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ నాయకులు బి.లింగం,సిపిఐ నగర కార్యదర్శి వై ఓమయ్య,కె రాజన్న, సిపిఎం నాయకులు నూర్జహాన్,సుజాత, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వెంకట్,మరియు బి.రఘురాం, అనిల్, రమేష్, రాధా కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజావాణిలో 60 ఫిర్యాదులు.



**కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.**

సోమవారం సమీక ృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (60) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మరియు జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియకి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

# బతుకమ్మ ఆడిన సీపీ కల్మేశ్వర్ సింగెనవార్





**పోలీసుల ఆధ్వర్యలో బతుకమ్మ సంబరాలు..**

**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 07 :**

నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు,సిబ్బంది వారి కుటుంబ సభ్యులతో ఆదివారం రోజున సాయంత్రం సీపీ కల్మేశ్వర్ సింగేనవార్ బతుకమ్మ ఆడి అందరిలో ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,తెలంగాణ సంస్కృతికి చారిత్రక చిహ్నం బతకమ్మని తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావ్,అదనపు డి.సి.పి (లా అండ్ ఆర్డర్) బస్వారెడ్డి,అదనపు డి.సి.పి (ఎ.ఆర్ ) శంకర్ నాయక్,ఆర్మూడ్ రిజర్వు ఎ.సి.పి నాగయ్య,పోలీస్ కుటుంబ సభ్యులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడు జిల్లాలో 625 రోడ్డు ప్రమాదాలు

**- 257 మంది రోడ్డు ప్రమాదాలలో బలి..**
**- నిజామాబాద్ పోలిస్ కమీషనర్ కల్మేశ్వర్..**

**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 07 :**



ఈ సంవత్సరము జనవరి నుంచి సెప్టెంబర్ నెల వరకు 625 ప్రమాదాలు జరుగగా దానిలో 257 మంది మరణించారని అందులో జనవరి నెల నుంచి మే నెల వరకు 173మంది మరణించారని నిజామాబాద్ పోలిస్ కమీషనర్ కల్మేశ్వర్ తెలిపారు.జూన్ నెలలో నంబర్ ప్లేట్స్ లేనివి, నంబర్ ప్లేట్ సక్రమంగా లేకపోవడం,త్రిబుల్ రైడింగ్,లైసెన్స్ లేకుండా ప్రయాణించడం, మైనర్ డ్రైవింగ్ లాంటి వాటి మీద ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ ,ట్రాఫిక్,స్థానిక పొలిస్ శాఖ లు,సంయుక్తంగా వాహనాలు తనిఖీ చేసి కేసులు బుక్ చేయడం వల్ల జూన్ నుండి సెప్టెంబర్ వరకు కేవలం 84 మంది మాత్రమే మరణించినట్లు తెలిపారు. 2022లో జనవరి నుండి సెప్టెంబర్ వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో 44 శాతం మంది మరణించగా,2023లో 40 శాతం మంది అదేవిధంగా 2024లో 39 శాతం మంది మరణించారు. ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్ మెంట్ , పోలీస్ డిపార్ట్ మెంట్ కలిసి నిజమాబాద్ జిల్లాలో జూన్ నుండి సెప్టెంబర్ వరకు 2800?పై చీలుకు కేసులు రూల్స్ ను అధిక్రమించిన వారి మీద బుక్ చేసి జరిమానాలు విధించినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ట్రాఫిక్,స్థానిక పొలిస్ లు కలిసి హెల్మెట్ పై అవగాహన కల్పించడంతో పాటు తనిఖీలు చేయడం వల్ల గత నెల సెప్టెంబర్ లో కేవలం 13మరణాలు మాత్రమే సంభవించాయన్నారు. కావున ద్విచక్ర వాహనాలు నడిపే వాహనా దారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసువాలని సిపి కల్మేశ్వర్ కోరారు.

# పండగల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రత్యేక రైళ్లు

**- పండుగ సీజన్‌లో 771 ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే..**

**కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 07 :**



ఈ యేడాది అక్టోబర్ 1 నుండి నవంబర్ 30 వరకు 6556 ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు రైల్వేశాఖ ప్రకటించింది.దుర్గాపూజ,దీపావళ,ఛత్ పండుగల సందర్భంగా దేశవ్యాప్తంగా లక్షలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించనున్నారు.ఈ సంధర్భంగా భారతీయ రైల్వే ప్రయాణికులకు అనుకూలమైన,సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించడానికి,ఈ సంవత్సరం మళ్లీ ప్రత్యేక రైళ్లను నడపడానికి సిద్ధం చేసింది.రాబోయే రెండు నెలల్లో ఈ ప్రత్యేక రైళ్లు ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సజావుగా చేరుకునేలా ఏర్పాటులు చేస్తాయి.భారతీయ రైల్వే గత సంవత్సరం మొత్తం 4429 పండుగ ప్రత్యేక రైళ్లను సమర్ధవంతగా నడిపి మిలియన్ల మంది ప్రయాణికులకు సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని కలుగజేసింది.దక్షిణ మధ్య రైల్వే అదేవిధంగా ఈ పండుగ సీజన్‌లో ప్రయాణికుల అదనపు రద్దీని సులభతరం చేయడానికి కూడా విస్తృతమైన ఏర్పాట్లు చేసింది. 771 ప్రత్యేక రైళ్లను నడపడానికి ప్రణాళిక చేయబడింది.డిమాండ్‌కు అనుగుణంగా సీజన్‌లో మరిన్ని రిజర్వ్‌డ్ మరియు అన్‌రిజర్వ్‌డ్ (జనసాధరన్) ప్రత్యేక రైళ్లను నడపడానికి ఏర్పాట్లు చేస్తోంది. దక్షిణ మధ్య రైల్వే కాకినాడ,తిరుపతి, విశాఖపట్నం,నాగర్‌సోల్,మాల్దా టౌన్, గోరఖ్‌పూర్, దానాపూర్, రక్సాల్, నిజాముద్దీన్, బెర్హంపూర్, హౌరా మొదలైన ప్రసిద్ధ మార్గాలలో ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

# ఓబీసీ మోర్చా అర్బన్ శాఖ ఆధ్వర్యంలో బిజెపి మెంబర్ షిప్ కార్యక్రమం

**కబురు న్యూస్, నిజామాబాద్ టౌన్,అక్టోబర్ 07 :**



ఓబిసి మోర్చా నిజామాబాద్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం బిజెపి మెంబర్షిప్ డ్రైవింగ్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ హాజరైయారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,భారతీయ జనతా పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా పోలింగ్ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం కొరకు మెంబర్షిప్ డ్రైవర్ ను చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో కచ్చితంగా 200 మంది సభ్యులను భారతీయ జనతా పార్టీలో చేరే విధంగా పోలింగ్ బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు,కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులచారి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాస్టర్ శంకర్, ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఇప్పాకాయల కిషోర్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరు నాగరాజు, అర్బన్ అసెంబ్లీ కన్వీనర్ గిరిబాబు, బిజెపి అర్బన్ అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, ఓబిసి మోర్చా జిల్లా నాయకులు, మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి మాకు ఇప్పించండి

**– తప్పుడు మార్గంలో పట్టా చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి**
**– విలేకరుల సమావేశంలో బాధితులు గుగులోతు సోమ్లా, హరినాథ్ బాబు ఆవేదన**




ఖమ్మం కబురు న్యూస్, ప్రతినిధి:–
మా భూమి మాకు ఇప్పించి తమకు న్యాయం చేయాలని గుగులోతు సోమ్లా, గుగులోత్ హరినాథ్ బాబు, అధికారులను వేడుకున్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లోసోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమలాయపాలెం మండలం గోరీలపాడు తండా పెరిక సింగారం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 86 లో 9 కుంటల భూమి ఉందని , ఈ భూమి 1984 సంవత్సరం నుండి తమ ఆధీనంలోనే ఉందని దీన్ని సాగు చేసుకుంటున్నామని తెలిపారు . తహసిల్దార్ కార్యాలయంలో సాదా బైనామాతో బానోతు హాము కుమారుడు బానోతు వెంకన్న తహసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పక్కన చైన్ మెన్ గా పనిచేస్తున్నాడని ఇట్టి భూమిని ఆక్రమించుకొని తన తండ్రి పేరుతో పట్టా చేయించాడని ఆరోపించారు . గ్రామ పెద్దలు ఇరువురిని గ్రామ పెద్దలు పిలిపించి విచారించగా సదరు భూమి గుగులోతు సోమ్లాదిగా తేలిందన్నారు. పెద్ద మనుషుల సమక్షంలోని ఒప్పందం చేసుకున్నారని 2023 ఏప్రిల్ 9న పెద్దల సమక్షంలో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు. బానోతు హాము అతని కుమారుడు బానోతు వెంకన్న తమ కుటుంబాన్ని ఇబ్బంది పెడుతున్నాడని, తమకు న్యాయం చేయాలని కోరారు. తాసిల్దార్ కార్యాలయంలో సర్వేయర్ పక్కన చైన్ మెన్ గా పనిచేస్తున్న బానోతు వెంకన్న తన పలుకుబడిని ఉపయోగించి తన తండ్రి పేరుతో పట్టా చేయించుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు . కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ తెచ్చుకున్నాడని, గత 40 సంవత్సరాలకు సాగులో ఉన్నామని తెలిపారు. తప్పుడు మార్గంలో పట్టా చేయించుకున్న బానోతు హాము అతని కుమారుడు వెంకన్న పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు . ఈ విలేకరుల సమావేశంలో మాజీ సర్పంచ్ గూగుల్ త్ బాబు నాయక్ , గూగుల్ త్ సాక్క, సునీత తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకుడు మృతి



**– నివాళులర్పించిన రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహమ్మద్ మౌలాన**

– ఖమ్మంరూరల్ కబురు న్యూస్,ప్రతినిధి:–
ఖమ్మం రూరల్ మండలంలోని మద్దివారిగూడెంకు చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు బండి రామయ్య(96) అనారోగ్యంతో సోమవారం ఇంటి వద్ద మ ృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా భౌతిక కాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మ ృతుడికి భార్య ఒక కుమార్తె ఉన్నారు. నివాళు లర్పించిన వారిలో సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, నాయకులు తేజావత్ సేవ్య, రాయల వెంకన్న, ఎదులాపురం సొసైటీ మాజీ చైర్మన్ ఏనుగు ధర్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కృషి





**– బోధన్, రూరల్ ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి.**

కబురు న్యూస్,నిజామాబాద్ అక్టోబర్ 07 : రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని,తెలంగాణ రాష్ట్రంలో రైతులు, పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని బోధన్,రూరల్ ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి లు అన్నారు.సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో నిజామాబాద్ వ్యవ సాయ కమిటీ నూతన కార్య వర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా ముప్ప గంగారెడ్డి,వైస్ చైర్మన్ గా జంగిటి రామచందర్ లు,పాలకవర్గ సభ్యులు జోగిని మల్లేష్, రాజలింగం,బాగా రెడ్డి,రాజన్న,మంగీత్య గంగారెడ్డి,దేవకర్ణ,పెంట ఇంద్రుడు,వెంకటేశ్వరరావు,రఘువీర్,మహమ్మద్ ఈస,నరేంద్ర కుమార్ లు ప్రమాణ స్వీకారం చేశారు.ఈ సందర్భంగా మాజీమంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి లు మాట్లాడుతూ,గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డబ్బులు రూ 8 కోట్ల రూపాయలు ఇతర జిల్లాలకు తీసుకెళ్లారని ఆరోపించారు.ఈ విషయమై సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి,ఆ రూ. 8 కోట్లు వెనక్కి తీసుకువచ్చేలా కృషి చేస్తానన్నారు.వ్యవసాయ మార్కెట్ లో రైతుల కోసం ఉచిత మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.గత 10 ఏళ్ల పాలనలో రైతుకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం తోనే ప్రజా సంక్షేమం జరుగుతుందని రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నామని వారు వెల్లడించారు.రైతు బిడ్డను మార్కెట్ కమిటీ చైర్మన్ గా చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు.గడ్డి అన్నారం తరువాత అతిపెద్ద మార్కెట్ కమిటీ నిజామాబాద్ మార్కెట్ అని అలాంటి కమిటీకి చైర్మన్ గా రూరల్ రైతు బిడ్డ కు అవకాశం ఇవ్వడం జరిగిందంటే ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి సాధ్యమని అన్నారు.ముప్ప గంగారెడ్డి నాకు మంచి మిత్రుడని అన్నారు.రైతులకు 24 గంటల కరెంట్ ఇస్తున్నామని,వర్షాకాలం పంట నుంచి సన్న బియ్యం 500 బొనస్ ఇస్తామని చెప్పామని చెప్పినట్లుగా ఇవ్వడం జరుగుతుందన్నారు.దీంతో ఒక్కో రైతుకు 30 వేల ఎక్కువ ఆదాయం లభించనుందని అన్నారు.డిజిటల్ కార్డ్ ద్వారా రేషన్ ఎక్కడైనా తీసుకునేటట్లు ఏర్పాట్లు చేశామని,ఏఐ ని ఉపయోగించి డిజిటల్ కార్డ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.31 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ది అని అన్నారు.నిన్న ప్రధాన మంత్రి రైతులకు రుణ మాఫీ చేయలేదని విమర్శించడం సరికాదని ఒక్క సారి వివరాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు.ఒక నెల ఆలస్యం కావచ్చు కానీ తప్పకుండా రుణ మాఫీ జరిగి తీరుతుందన్నారు.రూరల్ లో 3500 ఇందిరమ్మ ఇళ్లు వచ్చేలా చూస్తామని అన్నారు.యువతకు ఉద్యోగ కల్పనకై సీఎం రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.మార్కెట్ కు వచ్చే రైతుల కోసం మధ్యాహ్నం భోజనాన్ని ఏర్పాటు చేయనున్న మన్నారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మాట్లాడుతూ,నాకు మార్కెట్ కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించిన మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి,రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.నా పై నమ్మకం తో మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని రైతుల పక్షాన నిలుస్తూ అహర్నిశలు కష్టపడి పని చేస్తామన్నారు.మార్కెట్ కమిటీ అభివృద్ధి కోసం రూరల్ ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ,మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపెడతామని అన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని భావించి రైతు బిడ్డనైన నాకు రైతు భాదలు తెలిసిన నాకు చైర్మన్ పదవి ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు.మార్కెట్ కు వచ్చే రైతుల కోసం ఎమ్మెల్యేల సహకారంతో భోజనాన్ని అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ అద్యక్షులు మోహన్ రెడ్డి,నగర మేయర్ నీతూకిరణ్, మాజీ ఎమ్మెల్సీ అరికెల నర్సారెడ్డి, ఐ డి సి ఎం ఎస్ చైర్మన్ తారాచంద్ నాయక్, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, నగేష్ రెడ్డి, భక్తవత్సలం,వైశాక్షి సంతోష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఇలా ఉండగా నిజామాబాద్ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం కొలువుదీరనున్న సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ రోడ్డు నుండి ప్రారంభమై మార్కెట్ కమిటీ వరకు కొనసాగింది.బాణాసంచా కాలుస్తూ నృత్యాలతో ర్యాలీ ని నిర్వహించారు. అనంతరం చైర్మన్ తో పాటు కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ తో పాటు నూతన కమిటీ సభ్యులను మార్కెట్ కమిటీ సిబ్బందితోపాటు నాయకులు, అభిమానులు సన్మానించారు.

# రేపు వీర నారీమణుల బహుజన బతుకమ్మ సంబురాలు

ఖమ్మం కబురు న్యూస్, ప్రతినిధి:–
తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు... వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బీ కే బజారు లో బహుజన బతుకమ్మ సంబురాలను ఈనెల తొమ్మిదవ తేదీన బుధవారం రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సమితి కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ .నజీమా సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతి సంవత్సరం దసరా ముంగిట నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు ప్రత్యేకంగా తెలంగాణ మహిళల కే సొంతమని , మహిళల హక్కుల సాధనకు,సాధికారతకు తమ జీవితాన్ని అంకితం చేసిన వీరనారీమణులను స్మరిస్తూ ... బహుజన బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో నగరంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని , బహుజన బతుకమ్మ సంబరాలను మినంటేలా ... చేసేందుకు మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఆరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి ప్రారంభం కానుందని , ప్రతి ఒక్క మహిళ ఈ కార్యక్రమానికి ఆహ్వానితురాలేనని పేర్కొన్నారు.

# రేపు వీర నారీమణుల బహుజన బతుకమ్మ సంబు రాలు





ఖమ్మం కబురు న్యూస్, ప్రతినిధి
తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు... వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బీ కే బజారు లో బహుజన బతుకమ్మ సంబురాలను ఈనెల తొమ్మిదవ తేదీన బుధవారం రోజు మధ్యాహ్నం మూడు గంటలకు సమితి కార్యాలయం ఎదుట ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆ సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ .నజీమా సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. ప్రతి సంవత్సరం దసరా ముంగిట నిర్వహించే ఈ బతుకమ్మ సంబరాలు ప్రత్యేకంగా తెలంగాణ మహిళల కే సొంతమని , మహిళల హక్కుల సాధనకు,సాధికారతకు తమ జీవితాన్ని అంకితం చేసిన వీరనారీమణులను స్మరిస్తూ ... బహుజన బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బతుకమ్మ ఉత్సవాలలో నగరంలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని , బహుజన బతుకమ్మ సంబరాలను మినంటేలా ... చేసేందుకు మహిళలు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం ఆరోజు మధ్యాహ్నం 3 గంటల నుండి ప్రారంభం కానుందని , ప్రతి ఒక్క మహిళ ఈ కార్యక్రమానికి ఆహ్వానితురాలేనని పేర్కొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

ఖమ్మం కబురు న్యూస్, ప్రతినిధి:–
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణ సహాయ కలెక్టర్ మ ృణాల్ శ్రేష' లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.చింతకాని మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన శీలం లక్ష్మి తన భర్త అనారోగ్య కారణంతో మరణించారని, దళిత బంధు యూనిట్ క్రింద 2022 సెప్టెంబర్ లో గొర్రెల షెడ్డు వేశామని, గొర్రెలు ఇప్పటి వరకు రాలేదని, తనకు గొర్రెలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ,ఎస్సి కార్పొరేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.రఘునాథపాలెం మండలం వి.వి. పాలేం గ్రామానికి చెందిన కొల్లి ఉపేంద్రయ్య తనకు 2020–21 లో మంజూరు చేసిన ఎస్సి స్వశక్తి యూనిట్ సబ్సిడీ డబ్బులు ఇప్పటి వరకు రాలేదని, ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈడి ఎస్సి కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు తమకు 5 నెలలుగా జీతాలు పెండింగ్ లో ఉన్నాయని, ప్రస్తుతం కొన్ని పంచాయతీలలో రెండు, మరికొన్నిటీలో ఒక నెల జీతం చెల్లిస్తామని చెప్పారని, మా యందు దయతలచి దసరా లోగా అన్ని నెలల జీతాలు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ గ్రామంలోని జనరల్ ఫండ్ వివరాలు పరిశీలించి మల్టీ పర్పస్ వర్కర్ల జీతాలు పూర్తి స్థాయిలో చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వైరా పట్టణం 10వ వార్డు గండగలపాడు కు చెందిన ఎం. సైదులు, తన భార్య రాజ్యలక్ష్మి పుట్టుకతో దివ్యాంగురాలని, గత 13 ఏండ్లుగా నడుం పడిపోయి మంచెంలో ఉంటుందని, తన భార్యకు సదరం సర్టిఫికెట్ అందించాలని దరఖాస్తు చేసుకోగా, డిపిఎం కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం రూరల్ మండలం పెద్దతండకు చెందిన డి. ఉపేందర్, సాగర్ పంట కాలువ అప్రోచ్ కెనాల్ ద్వారా రైతుల పొలాలకు నీరు అందించే కాలువను ఇష్టం వచ్చినట్లుగా కబ్జా చేశారని, ఈ కాలువకు పునర్జీవం కల్పించి నీరు పడే విధంగా చేయగలరని పెద్దతండా గ్రామ ప్రజలు కోరగా, ఈఈ ఇరిగేషన్ శాఖకు రాస్తూ పరిశీలించి నివేదిక రూపొందించి సమర్పించాలని కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కోశాధికారిగా జిల్లాలో సేవలు అందించిన వి. సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయనను ఘనంగా సన్మానించారు.

ఈ రోజు అల్ ఖయ్యూమ్ టూర్స్ అండ్ ట్రావెల్స్ నుండి, ఖమ్మం జిల్లా నుండి 30 మందితో పాటు ఇతర జిల్లాల నుండి మొత్తం 10 మంది ఉమ్రా యాత్రికులు ఇండిగో మరియు ఎయిర్ ఇండియా నేరుగా ఉమ్రా కోసం హైదరాబాద్ విమానాశ్రయం నుండి బయలుదేరినట్లు ఆయన తెలిపారు ఖమ్మం జిల్లా నుండి ప్రతి నెల బయలుదేరుతుంది. ఖయ్యూమ్ ఉమ్రా ఈ ట్రావెల్స్ సేవలను ఇష్టపడ్డారు ,జిల్లాలో ప్రసిద్ధి చెందారు. మక్కాలోని వసతి 180 మీటర్ల దూరంలో ఉందని, మదీనా మునవారాలో 80 మీటర్ల దూరంలో ఉన్న స్టార్ హోటల్‌లో, హైదరాబాదీ వంటకాలతో కూడిన వంటగది, తైఫ్‌కు తీర్థయాత్ర మరియు ఉమ్రా జరానా నుండి నిర్వహించబడుతున్న ఏకైక ప్రయాణం ఇదేనని ఆయన తెలిపారు. 3 ఉమ్రాల ఆనందం రేపు సాధించబడుతుంది, అంతేకాకుండా, పవిత్ర స్థలాల పండితుల పర్యవేక్షణలో తీర్థయాత్రకు చర్యలు తీసుకున్నారు. ప్రతి సమూహంలో, ప్రారంభం నుండి తిరిగి వచ్చే వరకు సమూహంలో ఒక నాయకుడు ఉంటారని మజర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ మాలిక్ మేనేజింగ్ డైరెక్టర్ అల్ ఖయ్యూమ్ టోరెస్, సయ్యద్ లతాఫ్ట్ అలీ,

# సనాతన ధర్మానికి పాన్ ఇండియా బ్రాండ్ అంబాసిడర్ పవన్ కళ్యాణ్.

**కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి.**

పవన్ కళ్యాణ్ ఎవరెవర్నో టార్గెట్ చేశారు.. మత రాజకీయాలు చేస్తున్నారు.. ఇలా ఏవేవో అభిప్రాయాలు వ్యక్తమవుతుండడం కొత్తేమీ కావు. రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర్నుంచి, డిప్యూటీ సీఎం అయ్యేవరకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మీద ఎన్నెన్నో విమర్శలు.. ఏవేవో జుగుప్సాకరమైన వ్యాఖ్యలు.. అన్నిటినీ, ఆయన తట్టుకుని నిలబడ్డారు.ఓ ముఖ్యమంత్రి సిగ్గూ ఎగ్గూ లేకుండా బహిరంగ సభల్లో, పవన్ కళ్యాణ వ్యక్తిగత జీవితంపై జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేయడం చూశాం. పవన్ కళ్యాణ్‌కి ప్రధాన ఆదాయ వనరు అయినా, సినిమాల్ని దెబ్బకొట్టాలని ఏకంగా ఓ ప్రభుత్వమే చూసింది. అప్పుడే, పవన్ కళ్యాణ్ వెనకంజ వేయలేదు.

ఇప్పుడు పవన్ కళ్యాణ్, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సీఎం.! అంతకు మించి, ఆయన అసలు సిసలు విజేత.! ఓడినప్పుడు కుంగిపోని పవన్ కళ్యాణ్, గెలిచాక పొంగిపోతారని ఎలా అనుకోగలం.? ఆయనెప్పుడూ ఒకేలా వుంటారు. కాకపోతే, ఆయన చుట్టూ 'పవర్' అనేది ఎప్పుడూ వైఫైలా వుంటుంది. పవన్ కళ్యాణ్‌కి ఎనర్జీ ఇచ్చేది ఆయన మీద కోట్లాది మందికి వున్న అభిమానం. ఆయన గెలుపు, ఆ అభిమానులకు బోల్డంతపవర్ఇస్తుంది.సనాతన ధర్మం గురించి భారత దేశంలో మాట్లాడాలంటే గట్స్ వుండాలి. ఎందుకంటే, అదో బూతు.. అన్నట్లుగా మారిపోయింది పరిస్థితి.




సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ, గుండుతో స్కూలుకి వెళితే, అక్కడా వివక్ష! బొట్టు పెట్టకుంటే, కళాశాలల్లో వివక్ష. అయ్యప్ప మాల వేసుకుంటే, కార్యాలయాల్ల అవమానాలు. ఇదీ సనాతన ధర్మం పట్ల దేశంలో అనుసరిస్తున్న అణచివేత వైఖరి. అందుకే, సనాతన ధర్మ పరిరక్షణ బోర్డు కోసం పవన్ కళ్యాణ్ నినదిస్తున్నారు. సనాతన ధర్మం అంటే, హిందూ ధర్మాన్ని పరిరక్షించుకోవడం.. అలాగని, అన్యమతాలను ద్వేషించడం సనాతన ధర్మం తాలూకు ఉద్దేశ్యం కానే కాదు. పవన్ కళ్యాణ్ తిరుపతిలో వారాహి సభ ద్వారా, వారాహి డిక్లరేషన్ ప్రకటించారు. అందులో ప్రతి అంశమూ సనాతన ధర్మం చుట్టూనే ప్రస్తావించబడింది. సనాతన ధర్మ పరిరక్షణకు ఇంతకంటే మంచి డిక్లరేషన్, దేశంలో ఇంకెవరూ చూపించలేరు. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్, రాజకీయ అంశాల్నీ ప్రస్తావించారు.సనాతన ధర్మంపై జరిగిన, జరుగుతున్న రాజకీయ దాడిని కూడా పేర్కొన్నారు. మధ్యలో న్యాయ వ్యవస్థ గురించి కూడా ప్రస్తావించారు. నిజమే కదా, సనాతన ధర్మం గురించి మాట్లాడాలంటే హిందువైతే సరిపోతుంది కదా.! న్యాయ వ్యవస్థ ఆ సనాతన ధర్మాన్ని గౌరవించకపోతే, దాన్ని సనాతన ధర్మాన్ని ఆచరించేవారు ప్రశ్నించకపోతే ఎలా.ప్రసాదం నాణ్యత, పవిత్రతను ఏ న్యాయస్థానం నిర్ధారించగలుగుతంది.? అన్న ప్రశ్న దేశంలో వంద కోట్ల మంది హిందువులకు కలిగితే, అదే విషయాన్ని పవన్ కళ్యాణ్ ఒకవేళ ప్రస్తావిస్తే అది తప్పెలా అవుతుంది.? దేశంలో ఒకే ఒక్క నాయకుడు, సనాతన ధర్మం గురించి ధైర్యంగా మాట్లాడుతున్నాడు. అతనే పవన్ కళ్యాణ్.ఇప్పుడు ఆ పవన్ కళ్యాణ్ మీద, హిందూయేతరులైన కొందరు, ప్రత్యక్షంగానో పరోక్షంగానో దాడికి దిగే అవకాశం లేకపోలేదు. అది ట్వీట్ల ద్వారా కావొచ్చు.. తమ మీడియా సంస్థల ద్వారా కావొచ్చు.. తమ అదుపాజ్ఞల్లో వుండే వ్యవస్థల ద్వారా కావొచ్చు. దేశంలో వంద కోట్ల మంది హిందువులు.. ఇప్పుడు సనాతన ధర్మ పరిరక్షణ కోసం నడుం బిగించిన పవన్ కళ్యాణ్‌కి అండగా నిలవాల్సిన సమయం వచ్చేసింది. ఔను, సనాతన ధర్మానికి ప్యాన్ ఇండియా బ్రాండ్ అంబాసిడర్ 'పవర్ స్టార్ పవన్ కళ్యాణ్'.!

# మీర్‌పేట్ లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి



**కబురు న్యూస్, దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.**

మీర్‌పేట్ లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

హైదరాబాద్ లోని మీర్‌పేట్‌లో సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నందన వనం టికేఆర్ కమాన్ దగ్గర బైక్ ను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టూవీలర్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# అభివృద్ధి పనులకు శ్రీకారం



**కబురు న్యూస్, దినపత్రిక మల్కాజిగిరి మండల ప్రతినిధి**

జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో 18వ డివిజన్లో అభివృద్ధి పనులకు మేయర్ దొంత గాని శాంతి గౌడ్ శ్రీకారం చుట్టారు. మున్సిపల్ నిధులు రూపాయలు 10 లక్షలతో అంతర్గత డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు మేయర్ తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ,నాయకులు కోటేష్ గౌడ్ ,శ్రీదేవి ,కవిత ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారం అంజన్నను దర్శించుకున్న ప్రణవ్..

- ఆలయంలోని అంజన్న విగ్రహానికి మకర తోరణం బహుకరణ.
- ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రణవ్.
- అంజన్న సేవలో ప్రణవ్.
- ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు.
- రహదారి నిర్మాణానికి కృషి చేయాలని కోరిన గ్రామస్తులు,సానుకూలంగా స్పందించిన ప్రణవ్.



**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 7**

హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురవడంతో రైతుల పంటలు సమృద్ధిగా పండాలని అంజన్నను కోరుకున్నట్లు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం జమ్మికుంట మండల పరిధిలోని నాగారం గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,స్వామి వారికి మకరతోరణాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నికల సమయంలో ఇక్కడికి వచ్చానని,తాను కూడా అంజన్న భక్తుడినేనని ఎంతో మహిమాన్వితమైన ఈ ఆలయానికి మరల రావడం సంతోషాన్ని కలిగించిందని,రాబోయే రోజుల్లో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.నాగారం నుండి ఎల్లంపల్లి వెళ్లే మట్టిరోడ్డు పూర్తిగా పాడైందని ఈ దారి పూర్తయితే తమ ప్రాంతానికి రహదారి సమస్యలు తప్పినట్టుగా అవుతాయని,దీన్ని దృష్టిలో ఉంచుకొని రహదారి నిర్మాణానికి నిధులు కేటాయించవలసిందిగా గ్రామ ప్రజలు కోరగా,సానుకూలంగా స్పందించిన ప్రణవ్ త్వరలోనే సంబంధిత మంత్రితో మాట్లాడి రహదారి నిర్మాణానికి కృషి చేస్తానని తెలిపారు.గతంలో చెప్పినట్టుగా హుజురాబాద్ ప్రజల అభివృద్ధి భాధ్యత నాదని,ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని గడప గడపకు అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.అనంతరం ఆలయ అర్చకులు ప్రణవ్ కు ఆశీర్వచనం అందజేశారు.

# లంబాడి లైవ్ ఐక్యవేదిక వ్యవస్థాపకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ని సన్మానించిన లంబాడి లైవ్ ఐక్యవేదిక నాయకులు



**కబురు న్యూస్, ప్రతినిధి మహబూబాబాద్ అక్టోబర్ 7**

మహబూబాబాద్ జిల్లాలో మర్యాదపూర్వకంగా లంబాడి లైవ్ ఐక్యవేదిక వ్యవస్థాపకులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ ని కలవడం జరిగింది వారిని బొకే శాలువతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా నుండి లంబాడి లైవ్ ఐక్యవేదిక స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బానోత్ రవీందర్ నాయక్ నివాస్ న్యూస్ చైర్మన్ బోడా ప్రకాష్ నాయక్ వరంగల్ ఉమ్మడి జిల్లా జోనల్ కాకతీయ కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ అజ్మీర వెంకటేష్ హనుమకొండ జిల్లా ఇంచార్జ్ భూక్య మోహన్ నాయక్ హనుమకొండ జిల్లా యూత్ వింగ్ కరంతోట్ తిరుపతి నాయక్ మహబూబాద్ నాయకులు హచ్చులాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి విజయవంతం చేయించిన ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ లావుడియా రాజు నాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ మీ సహకారం తెలంగాణ స్టేట్లో ఎల్లవేళలా సేవలు అందించాలని అనునిత్యం ప్రజల్లో ఉండి ఎవరికి ఏ ప్రాబ్లం రాకుండా చూసుకోవాలని పిలుపునివ్వడం జరిగింది

# తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిరావ్ సదస్సును విజయవంతం చేయండి

**కబురు న్యూస్, ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 7**

జమ్మికుంట అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ 15వ ఆవిర్భవ సదస్సును విజయవంతం చేయాలనీ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది అక్టోబర్ 9 న హైదరాబాద్ సుందరయ్య భవన్ లో జరిగే సదస్సుకు అధిక సంఖ్యలో ప్రజలు ప్రజస్వమిక వాదులు కవులు కళాకారులు రచయితలు పాలుగొని విజయవంతం చేయలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అరెల్లి మల్ల గౌడ్ ప్రధాన కార్యదర్శి అయిందాల అంజన్న పిలుపునిచ్చారు. విరు మాట్లాడుతూ గతంలో హైదరాబాదులోని రెడ్ హిల్స్ లో ఉన్న మారుతి ఫంక్షన్ హాల్లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఏర్పడింది తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఉద్యమాల



ద్వారానే సాధించుకోగలమని నమ్మిన ఉద్యమకారులు ఉద్యమ సంస్థలు ప్రజాస్వామీకా వాదులు కలిసి ఫ్రంట్ ను ఏర్పాటు చేశారు ఈ ఫ్రంట్ కు మొదటి అధ్యక్షులుగా గద్దర్ ను ఎన్నుకున్నారు తదనంతరం ఆకుల భూమయ్య పులిమామిడి మద్దిలేటి అధ్యక్షులుగా కొనసాగి అమరులైనారు ఈ ఫ్రంట్ ప్రజాస్వామీక తెలంగాణ నినాదంతో ఏర్పడింది తెలంగాణ రాష్ట్రమ్ ఏర్పడ్డాక తెలంగాణలో ప్రజాస్వామీక హక్కులు ప్రజల ఆకాంక్షల అమలుకై పోరాడుతున్నది నేటి పాలకుల ప్రజా వ్యతిరేక పాలన విధానాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామిక హక్కులకై ప్రజలందరూ టిపీఎఫ్ లో భాగమై పోరాడలని ప్రజలకు పిలుపునిస్తూ 9వ తేదీన జరిగే సదస్సు విజయవంతం చేయగలరని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో ముక్కెర విజయ్ రాజేందర్ గౌడ్ నాగపూరి రమేష్ తదితరులు పాలుగోన్నారు

# బేతిగల్ గ్రామంలో మహా అన్నదానం..



**కబురు న్యూస్, ప్రతినిధి,వీణవంక, అక్టోబర్ 6.**

వీణవంక మండల బేతిగల్ గ్రామ రామాలయం లో పతిస్థాపించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో సోమవారం మహా చండియాగం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మడ్డి చిరంజీవి ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.. గ్రామ ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొని మొక్కులుచెల్లించుకున్నారు.అర్చకులు నరసింహచార్యులు సభ్యులు దేవరాజ్ సాయికుమార్, హరీష్, అభిరామ్, భాస్కర్, గణేష్, సతీష్, అంజి తదితరులు ఉన్నారు.

# ఘనంగా దుర్గామాతకు ప్రత్యేక పూజలు...

**కబురు న్యూస్,శంకరపట్నం అక్టోబర్ 7**

దసరా పండగను పురస్కరించుకొని దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సోమవారం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం మండలంలోని కేశవపట్నం, మొలంగూర్, కొత్తగట్టు, తాడికల్, గద్దపాక ,కన్నాపూర్ ధర్మారం, ఆముదాలపల్లి, మెట్టుపల్లి, చింతలపల్లె , గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో దసరా పండుగను పురస్కరించుకొని దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు, నిర్వహణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు



# దసరాకు సై అంటున్న కొత్త చిత్రాలు






**– రజనీకాంత్ వేట్టయాన్ మూవీ 10న విడుదల**

**– 11న రానున్న శ్రీను వైట్ల విశ్వం**

**కబురు సినిమా అక్టోబర్ 7..**

దసరకు పలు సినిమాలు ప్రేక్షకులను అలరించబోతున్నాయి. అగ్ర కథానాయకుడు రజనీకాంత్ సినిమా అంటే అటు తమిళంతో పాటు, ఇటు తెలుగు ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తారు. 'జైలర్' విజయం తర్వాత రజనీ నటిస్తున్న మరో యాక్షన్ డ్రామా చిత్రం 'వేట్టయాన్'. 'జై భీమ్' వంటి సోషల్ మెసేజ్ మూవీతో ప్రేక్షకులను అలరించిన టి.జె.జ్ఞానవేల్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 10న విడుదల కానుంది. వాస్తవ సంఘటనల ఆధారంగా ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో అమితాబ్, ఫహద్ ఫాజిల్, రానా, మంజు వారియర్, రితికా సింగ్, దుషారా విజయన్ కీలకపాత్రలు పోషించారు. అనిరుధ్ సంగీతం అందించారు. పసందైన వినోదంతో పాటు అన్ని రకాల మసాలాలు అద్దుకుని పక్కా కమర్షియల్ ప్యాకేజ్‌గా కనిపిస్తుంటాయి దర్శకుడు శ్రీను వైట్ల సినిమాలు. ఒకప్పుడు వరుస విజయాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపించిన ఆయన.. ఆరేళ్ల విరామం తర్వాత 'విశ్వం'తో అలరించేందుకు సిద్ధమయ్యారు. గోపీచంద్ కథానాయకుడిగా నటించిన ఈ చిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్, వేణు దోనేపూడి సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ దసరా కానుకగా అక్టోబరు 11న విడుదలవుతోంది. కావ్య థాపర్ కథానాయిక. ఇప్పటికే విడుదల చేసిన ప్రచార చిత్రాలు చూస్తే.. కామెడీ, యాక్షన్ మేళవించి మూవీని తీర్చిదిద్దినట్లు అర్థమవుతోంది.దసరా బరిలో 'మార్టిన్'తో అలరించనున్నారు ధ్రువ సర్జా . ఆయన హీరోగా నటించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని ఎ.పి.అర్జున్ తెరకెక్కించారు. వైభవి శాండిల్య కథానాయిక. ఈ సినిమా అక్టోబరు 11న విడుదల కానుంది. 'ప్రేక్షకుడు ఎంత ఊహించుకుని వచ్చినా.. దానికంటే ఎక్కువగానే ఉంటుంది ఈ సినిమా. చాలా విరామం తర్వాత ఇలాంటి కమర్షియల్ సినిమా వస్తోంది' అని చిత్ర బృందం చెబుతోంది. అలియా భట్, వేదాంగ్ రైనా ప్రధాన పాత్రల్లో వాసన్ బాలా తెరకెక్కించిన చిత్రం 'జిగ్రా'. ధర్మ ప్రొడక్షన్స్, వయాకామ్ 18 స్టూడియోస్, ఎటర్నల్ ు÷న్ ప్రొడక్షన్స్ సంస్థలు నిర్మించాయి. ఇది అక్టోబరు 11న థియేటర్లలోకి రానుంది. తెలుగులో ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రానా దగ్గుబాటి విడుదల చేస్తున్నారు. 'ఈ కథలో మంచి సోల్ ఉంది. భాషతో సంబంధం లేకుండా ఎవరికైనా ఇట్టే కనెక్ట్ అయిపోతుంది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్ మేళవింపుతో రూపొందిన చిత్రమిది. కచ్చితంగా ప్రేక్షకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది' అని చిత్ర బృందం చెబుతోంది. సుధీర్ బాబు కథానాయకుడిగా అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మా నాన్న సూపర్ హీరో'. ఆర్ణ కథానాయిక. షాయాజీ షిండే కీలక పాత్రలో కనిపించనున్నారు. దసరా కానుకగా అక్టోబర్ 11న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు ప్రేక్షకుల్లో ఆసక్తి పెంచడంతో అంచనాలు నెలకొన్నాయి. ఈ దసరాకి 'జనక అయితే గనక'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు నటుడు సుహాస్. సంకీర్తన కథానాయక. ఈ చిత్రాన్ని దిల్‌రాజు ప్రొడక్షన్స్ సంస్థ నిర్మించింది. సందీప్ బండ్ల దర్శకత్వం వహించారు. అక్టోబరు 12న ఈ మూవీ విడుదల కానుంది. ఆద్యంతం వినోదాత్మకంగా సాగే చిత్రలా మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

## లింగ సెకండాఫ్ మొత్తం మార్చేశారు

## దర్శకుడు కెఎస్ రవికుమార్ సంచలన వ్యాఖ్యలు



**కబురు సినిమా అక్టోబర్ 7..**

అగ్ర కథానాయకుడు రజనీకాంత్ పై దర్శకుడు కె.ఎస్.రవికుమార్ ఆరోపణలు చేశారు. తమ కాంబోలో వచ్చిన 'లింగ' ఎడిటింగ్‌లో రజనీకాంత్ జోక్యం చేసుకున్నారని అన్నారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రవికుమార్ ఆ సినిమా పరాజయం గురించి మాట్లాడారు. ఎడిటింగ్ విషయంలో రజనీకాంత్ జోక్యం చేసుకున్నారు. సీజేఐ (కంప్యూటర్ గ్రాఫిక్స్)కు నాకు ఏమాత్రం సమయం ఇవ్వలేదు. సెకండాఫ్ మొత్తాన్ని ఆయన మార్చేశారు. అనుష్కతో ఉండే ఒక పాట, క్లైమాక్స్‌లో వచ్చే ట్విస్ట్‌ను తొలగించేశారు. కృతిమంగా ఉండే బెలూన్ జంపింగ్ సీన్ యాడ్ చేశారు. 'లింగ'ను గందరగోళం చేశారని రవికుమార్ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి.కె.ఎస్.రవికుమార్‌కు కోలీవుడ్‌లో దర్శకుడిగా మంచి పేరు ఉంది. రజనీకాంత్‌తో ఆయన గతంలో 'ముత్తు', 'నరసింహ' చిత్రాలు తెరకెక్కించి విజయాన్ని అందుకున్నారు. వీరిద్దరి కాంబోలో 2014లో వచ్చిన చిత్రమే 'లింగ'. భారీ బడ్జెట్‌లో యాక్షన్ కామెడీ ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. రజనీకాంత్ ద్విపాత్రాభినయంలో కనిపించారు. సోనాక్షిసిన్హా, అనుష్క కథానాయికలు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా గ్రాస్ వసూలుచేసింది. మంచి వసూళ్లు రాబట్టినప్పటికీ పరాజయం అందుకుంది. ఈ సినిమా ఫలితం గురించి 2016లో రవికుమార్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా మా సినిమా రూ.150 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. అది అంత సులభం కాదు. కలెక్షన్లపరంగా మా సినిమా సూపర్‌హిట్' అని చెప్పారు.

## సింగమ్ అగైన్ ట్రైలర్ విడుదల



అజయ్ దేవ్‌గణ్ హీరోగా రోహిత్ శెట్టి తెరకెక్కించిన చిత్రం 'సింగమ్ అగైన్'. అక్షయ్ కుమార్, రణ్‌వీర్ సింగ్, టైగర్ ష్రాఫ్, కరీనా కపూర్, దీపికా పదుకొణె కీలక పాత్రల్లో కనిపించనున్నారు. తాజాగా ఈసినిమా ట్రైలర్ విడుదలైంది. ట్రైలర్లో రోహిత్ మార్క్ యాక్షన్ సీక్వెన్స్‌లతో ఆకట్టుకునేలా సాగింది. ఈ ఏడాది నవంబర్ ఈ సినిమా ఇది విడుదల కానుంది. బాలీవుడ్ దర్శకుడు రోహిత్ శెట్టి , అజయ్ దేవ్‌గణ్ కాంబోలో వస్తున్న ఈ తాజా చిత్రం సింగం అగైన్ బ్లాక్ బస్టర్ 'సింగం' ఫ్రాంచైజీకి బాలీవుడ్‌లో ఎంత క్రేజ్ ఉందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అజయ్ దేవ్‌గణ్ హీరోగా వచ్చిన ఈ సినిమాలు కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించాయి. ఇప్పుడు ఇదే సినిమాకు సీక్వెల్ రాబోతుంది. సింగం అగైన్ అంటూ వస్తున్న ఈ సినిమాలో అజయ్ దేవగన్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. కరీనా కపూర్ హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమాను దీపావళి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు చిత్రబృందం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను పంచుకుంది. రామాయణం బేస్డ్ చేసుకుని ఈ సినిమాను రూపోదించినట్లు తెలుస్తుంది. ఫుల్ యాక్షన్ ప్యాక్డ్‌గా సాగిన ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఈ మూవీలో దీపికా పదుకొనే, టైగర్ ష్రాఫ్, రణ్‌వీర్ సింగ్, అక్షయ్ కుమార్, అర్జున్ కపూర్, జాకీ ష్రాఫ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## కరణ్ జోహార్, సంజయ్ లీలా భన్సాలి

## వీరిద్దరి సినిమాల్లో హీరోయిన్‌గా నటించాలనుంది



**కబురు సినిమా అక్టోబర్ 7..**

'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2 'లైగర్', 'డ్రీమ్‌గర్ల్ 2'లాంటి చిత్రాలతో ప్రేక్షకులకు దగ్గరయ్యారు అనన్య పాండే. ప్రస్తుతం వరుస సినిమాల్లో నటిస్తూ అలరిస్తున్నారు. తాజాగా 'కంట్రోల్'తో మరోసారి పలకరించారు. ఈ సినిమా ప్రమోషన్‌లో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. తనకు బాలీవుడ్‌లో కొంతమంది దర్శకుల సినిమాల్లో నటించాలనుందని మనసులో కోరికను బయటపెట్టారు. కరణ్ జోహర్ సినిమాలో హీరోయిన్‌గా నటించాలనేది నా కోరిక. ఆయన దర్శకత్వంలో వచ్చిన 'రాకీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ'లో చిన్న పాత్ర పోషించే అవకాశం వచ్చింది. కానీ, ఆయన సినిమాలో హీరోయిన్‌గా నటించే అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. అలాగే సంజయ్‌లీలా భన్సాలీ నాకెంతో ఇష్టమైన దర్శకుడు. సంజయ్ సినిమాలో ఛాన్స్ రావాలని కోరుకుంటున్నా. కెరీర్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఎన్నో జానర్ సినిమాల్లో నటించాను. రొమాంటిక్, హారర్, బయోపిక్‌లలో ఎక్కువగా నటించాలనుంది. ప్రస్తుతం కెరీర్ పరంగా బిజీగా ఉన్నాను. తొలి సినిమా నుంచి ఇప్పటివరకు ఎన్నో విషయాలు నేర్చుకున్నా' అని చెప్పారు. ఇక తన సోషల్ మీడియా అకౌంట్ గురించి మాట్లాడుతూ.. 'చిన్నప్పుడు ఓ ఫేస్‌బుక్ అకౌంట్ ఓపెన్ చేశాను. అది మా అమ్మకు తెలిసి దాన్ని డీయాక్టివేట్ చేసింది. 18 ఏళ్లు నిండిన తర్వాత మళ్లీ సోషల్ మీడియాలోకి వచ్చాను. విరామ సమయంలో సోషల్ మీడియాలో ఉండడానికి ఇష్టపడతాను. నాకు నచ్చిన సినిమాల గురించి అభిమానులతో పంచుకుంటానని చెప్పారు.

## 25న వస్తున్న పోట్టేల్ మూవీ




**కబురు సినిమా అక్టోబర్ 7..**

వకీల్‌సాబ్ ఫేం, టాలీవుడ్ హీరోయిన్ అనన్య నాగళ్ల తాజాగా తంత్ర సినిమాతో ప్రేక్షకులను అలరించిన విషయం తెలిసిందే. ఈ సినిమా అనంతరం మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ముందుకురాబోతుంది. ఆమె ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం 'పొట్టేల్'. యువ చంద్ర కృష్ణ హీరోగా నటిస్తున్నాడు. ఈ సినిమాకు 'బంధం రేగడ్', 'సవారీ' సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్న సాహిత్ మోతుకురి దర్శకత్వం వహిస్తున్నాడు.తెలంగాణ బ్యాక్‌డ్రాప్‌లో ఈ సినిమా వస్తుండగా ఇప్పటికే సినిమా నుంచి విడుదల చేసిన గ్లింప్స్, టీజర్‌లు తెగ ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ మూవీ నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ మూవీని దీపావళి కానుకగా అక్టోబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు ప్రకటించారు. ఇక ఈ సినిమాను ఎన్ఐఎస్ఏ ఎంటర్‌టైనర్‌మెంట్ బ్యానర్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రగ్యా సన్నిది క్రియేషన్స్ బ్యానర్‌పై సురేష్ కుమార్ సడిగే సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరీ, నీల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్ తదితరులు ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.

## 20 ఏళ్ల తర్వాత రిపీట్ కానున్న 'ఒక్కడు' కాంబో..!



**కబురు సినిమా అక్టోబర్ 7..**

2003లో వచ్చి సూపర్ హిట్‌ను సొంతం చేసుకున్న సినిమా 'ఒక్కడు'. గుణశేఖర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం మహేశ్ కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌ల లిస్ట్‌లో చేరింది. ఇందులో మహేశ్ సరసన భూమిక నటించి మెప్పించారు. ఇప్పుడు 20ఏళ్ల తర్వాత గుణశేఖర్ దర్శకత్వంలో భూమిక మరోసారి నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. గుణ టీమ్‌వర్క్స్‌పై గుణశేఖర్ తెరకెక్కిస్తున్న సినిమా 'యుఫోరియా'. ఈ చిత్రంలో భూమిక కీలక పాత్రలో కనిపించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆమె 'యుఫోరియా' పోస్టర్‌ను షేర్ చేయడంతో ఆ వార్తలకు బలం చేకూరింది. దీంతో ఈ సినిమా గురించి వివరాలు చెప్పాలంటూ అభిమానులు అడుగుతున్నారు. భూమిక చివరిసారి తెలుగులో అనుపమ పరమేశ్వరన్ ప్రధానపాత్రలో తెరకెక్కిన 'బటర్‌ఫ్లై'లో కనిపించారు. ప్రస్తుతం 'బ్రదర్'లో నటిస్తున్నారు. 'యుఫోరియా' విషయానికొస్తే.. 'శాకుంతలం' తర్వాత కొంత గ్యాప్ తీసుకొని గుణశేఖర్ తెరకెక్కిస్తున్న సినిమా ఇది. విభిన్న కాన్సెప్ట్‌తో రానున్న ఈ చిత్రానికి నీలిమా గుణ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. నేడు దీని టీజర్‌ను విడుదల చేయనున్నారు. టీజర్ విడుదలైతే ఇందులోని నటీనటులపై స్పష్టత వచ్చే అవకాశముంది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com